# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 08.07.2017.**

## <u>ఏలూరు కాలువలో కొట్టుకుపోతున్న 60 సం॥ల వృద్ధురాలి ప్రాణాలను రక్షించిన ట్రాఫిక్ సిబ్బంది</u>

సమయస్ఫూర్తితో చాకచక్యంగా వ్యవహరించిన ట్రాఫిక్ సిబ్బంది ఏలూరు కాలువలో కొట్టుకుపోతున్న సుమారు 60 సంవత్సరాల వృద్ధురాలిని నీళ్ళలో నుండి ఒడ్డుకు చేర్చి ఆమె ప్రాణాలు కాపాడటం జరిగింది.

ది.8.7.17న 2వ ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీ పి.నాగార్జున (నెం.1914) మరియు హోంగార్డు శ్రీ బి.బాలకోటి నాయక్ (నెం.330)లు పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి వారి వద్దకు వచ్చి సమీపంలో ఉన్న ఏలూరు కాలువలో ఒక మహిళ మునిగిపోతూ కొట్టుకుపోతున్నదని సమాచారం అందించాడు. వెంటనే స్పందించిన కానిస్టేబుల్ మరియు హోంగార్డులు అక్కడికి చేరుకున్నారు. నీళ్ళలో కొట్టుకు వస్తున్న వృద్ధురాలిని గమనించిన కానిస్టేబుల్ మరియు హోంగార్డులు సమీపంలో ఉన్న ఒక చెట్టు కొమ్మను విరిచి దాని సహాయంతో కాలువలో కొట్టుకు పోతున్న వృద్ధురాలిని ఒడ్డుకు చేర్చడం జరిగింది. అప్పటికే నీళ్ళను తాగేసిన వృద్ధురాలికి ప్రధమ చికిత్సనందించి ఆమె ప్రాణాలు రక్షించడం జరిగింది.

సమయస్ఫూర్తితో చాకచక్యంగా వ్యవహరించి వృద్ధురాలి ప్రాణాలు కాపాడిన పోలీస్ కానిస్టేబుల్ శ్రీ పి.నాగార్జున (నెం.1914) మరియు హోంగార్డు శ్రీ బి.బాలకోటి నాయక్ (నెం.330)లను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించి, వారికి రివార్డును అందించడం జరిగింది.

కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌ఛార్జ్ డిసిపి శ్రీ కాంతి రాణాటాటా ఐపిఎస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ రమేష్ బాబు, 2వ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మురళీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

-- xx --